జీడి మద్ధతు ధరకు ప్రజాపోరాటమే శరణ్యం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ఉద్దానం జీడి రైతులకు న్యాయం, జీడి పంటకు మద్దతు ధర కోసం ప్రజాపోరాటమే శరణ్యమని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోనారి మోహనరావు, కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్‌లు అన్నారు. శనివారం మండలం మెట్టూరు గ్రామంలో జిల్లా జీడి రైతు సంఘం ఆధ్వర్యంలో జీడి రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడి పిక్కల ధర దారుణంగా పడిపోవడం ఇది వరకు ఎప్పుడు జరగలేదని, రైతుల్లో పోరాడే శక్తి సన్నగిల్లడం వలనే జీడికి రైతులు మద్దతు ధర పొందలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా జీడి రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతుంటే గ్రామాల్లో దళారీ వ్యవస్థ మద్దతు ధర రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి వ్యాపారులే దళారీలను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. ఎక్కడైన కార్మికులు బంద్ పాటిస్తారు కాని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మాత్రం జీడి వ్యాపారులు బంద్ పాటించడం విడ్డూరంగా ఉందని, ఈ విధానం రాష్ట్రంలో ఎక్కడా లేదని అన్నారు. జీడి పరిశ్రమల బంద్ పాటించి దళారీల ద్వారా జీడి పిక్కలను కొనుగోలు చేయించి రైతుల వద్ద నిల్వలు ఖాళీ అయితే వ్యాపారులు ధరలు పెంచుకునే ఎత్తుగడే ఈ బంద్ అని అన్నారు. ఉద్దానం పెద్దలు వారసత్వంగా ఆస్తులతో పాటు ఉద్యమాలను అందించారని, శ్రీకాకుళం జిల్లా ఉద్యమాల పురిటిగడ్డగా అభివర్ణించారు. జీడి మద్దతు ధర కోసం స్థానిక మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును ఉద్దానం రైతులు కలిస్తే వేరే పంటలు వేసుకోవాలని వెటకారంగా మాట్లాడుతున్నారని, ఏ పంటలు వేసుకోవాలో భవిష్యత్‌లో ఎలా ముందుకు వెళ్లాలో ఉద్దానం రైతులకు ఉచిత సలహాలు అవసరం లేదని అన్నారు. ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి చేతనైతే ఉద్దానం రైతులకు సహాయం చేయాలని లేని పక్షంలో ఇలా రైతుల ఆత్మాభిమానంపై దెబ్బ కొట్టొద్దని అన్నారు. రైతులకు జ్ఞాపక శక్తి ఎక్కువని, ప్రతి విషయాన్ని గుర్తు పెట్టుకుంటారని హెచ్చరించారు. జీడి పిక్కల 80కేజీల బస్తాకు 16వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిర్రి రాజారావు, కొండప్ప సురేఖ, బత్తిన లక్ష్మీనారాయణ, జి.చలపతిరావు, పుక్కళ్ల వాసు, సాతుపల్లి క్రిష్ణారావు, ఎస్.రాజులు పాల్గొన్నారు.

పేదల్ని ఆదుకోవడంలో వైఎస్ఆర్ ఓ అభినవ చక్రవర్తి

- తెలుగు ప్రజల మదిలో చెరగని సంతకం
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: తెలుగు ప్రజల గుండెల్లో వెలుగు కిరణమై శాశ్వత స్థానాన్ని అందుకున్న మహనీయుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం పట్టణంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కేడర్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అన్నదానం, పేదలకు వస్త్రాలు, గొడుగులు, రోగులకు పండ్లు పంచిపెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎప్పటికీ మరు వలేని మహాగొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రతి పేదవాడి కన్నీళ్లను అర్థం చేసుకొని వారికి సహాయం చేయడం కోసం అహర్నిశలు తపించి పథకాలు రూపొందించి అందించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని అన్నాఉ. ఆరోగ్యశ్రీ, 108 వాహనాలు, పేదలందరికీ ఉన్నత విద్య, రైతన్నకు రుణమాఫీ తదితర పథ కాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వివరించారు. ఆయన గొప్పతనం, ఆయన మంచి మనసు, ఆయన ధాతృత్వం, పేదల పట్ల ఆయనకున్న ప్రేమాభిమానం గొప్పదన్నారు. రైతన్నల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి నేటి తరం రాజకీయ నాయకులందరికీ ఆదర్శం, ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, తొగరం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, జెడ్పీటీసీ బెండి గోవింద రావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రమేష కుమార్, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, కుటికుప్పల సన్యాసిరావు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్ఆర్ : మంత్రి

పలాసలో : సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా కాశీబుగ్గలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిదిగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి కీర్తించబడ్డారని అన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, హనుమంతు వెంకటరావు, వైస్‌చైర్మన్ బొర క్రిష్ణారావు, వైసీపీ పట్టణాధ్యక్షులు సనపల సింహాచలం, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దబ్బీరు భవానీ, అంబటి ఆనందరావు, పోతనపల్లి హరి, దున్న సత్యం, పి.ప్రసాద్, బమ్మిడి సంతోష్‌కుమార్, గౌరీ త్యాడి పాల్గొన్నారు.

ఎల్సీడీసీ సర్వేను డిప్యూటీ డిఎంహెచ్ పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : సైరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అల్లాడలో జరుగుతున్న ఎల్సిడిసి సర్వేను టెక్కలి డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ లక్ష్మీ తులసి పరిశీలించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గృహంలో ప్రతి ఒక్కరినీ పరీక్షించాలని, ఇంటిపై కనిపించేలా సర్వే మార్కింగ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఆశ కార్యకర్త 10 మంది అనుమానితులను నమోదు చేయాలన్నారు. . వైష్ణవి, డిపిఎమ్ వాన సురేష్ కుమార్, ఈఓ సోమేశ్వరరావులు పాల్గొన్నారు.

ఉపహార్ ప్రాజెక్ట్ లెవెల్ టాలెంట్ టెస్ట్ పోటీలు

విశాలాంధ్ర-పొందూరు : మండలం లోలుగు ఉపహార్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు లెవెల్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించగా, ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన మర్రిపాలెం,కల్లాట, వైజాగ్, లోలుగు వంటి పలు ఉపహార్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల విలువలు, విద్యా విలువల గూర్చి ఆయా పాఠశాల పిల్లలు మాట్లాడారు. వీరికి ప్రాజెక్టు తరుపున బి ఎం పాల్ చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏసుదాసు, బెంజ్ మాన్ లిమ్మ,, ఖారో, కమ్యూనిటీ ఫెసిలిటర్ అప్పారావు లతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కృష్ణారావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వంశధార సంఘం మాజీ అధ్యక్షులు, రైతు సంఘం నాయకులు ముద్దపు కృష్ణారావు అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈరోజు కిలో టమాట వంద నుంచి నూట అరవై రూపాయల వరకు అమ్ముతున్నారని, అలాగే పచ్చిమిర్చి రేటు ఘాటుగా ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాగానికి మద్దతు ధర ఇస్తున్నప్పటికీ, పంటలు పండించేందుకు అధిక పెట్టుబడులు, రసాయనిక ఏరువులు, కూలి రేట్లు పెరిగినందున రైతులకు తగిన ధర గిట్టుబాటు కావడం లేదని ఆయన అన్నారు. అలాగే రైతు పండించే పంటలకు మధ్యవర్తి లేకుండా కొనుగోలు అమ్మకాలు జరిగితే రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. అలాగే ప్రస్తుతం గత కొంతకాలం నుంచి అధికంగా రైతు కుటుంబాలనుంచే వివిధ రంగాల్లో రాణి స్తున్నారని, ఉద్యోగాలకు వెళ్తున్నందున పంటలు పండించే విధానం తగ్గుతుందని అన్నారు. ఈ విధానం వల్ల రేట్లు పెరిగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

జీడి పరిశ్రమలు వెంటనే తెరిపించాలి : మంత్రి డా.సీదిరికి వినతి

విశాలాంధ్ర-పలాస: జీడి ఉత్పత్తిదారులు తమకు లాభాలు రావడం లేదని సాకుతో జీడి పరిశ్రమలను సుమారు నెల రోజులు బంద్ చేయడం దారుణమని, దీనివలన జీడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని జీడి కార్మిక అసోసి యేషన్ అధ్యక్షులు అంబటి ఆనందరావు అన్నారు. జీడి పరిశ్రమలు వెంటనే తెరవాలని కోరుతూ శనివారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా జీడి పరిశ్రమలపై ఆధారపడి సుమారు 20వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వీరు ఉపాధి కోల్పోవడం వలన బ్రతుకు భారమవుతుందని అన్నారు. వెంటనే మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్పందించి జీడి పరిశ్రమలు తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో శిష్టు గోపి, జి.బాలయ్య, పి.రాజారావు, కె.దేవరాజు, బమ్మిడి సుధాకర్, రాజాం రామారావులు పాల్గొన్నారు.

ఆపన్నుల సేవలో మాతృమూర్తి యువజన సేవా సంఘం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సేవా సంఘం ఉద్దానంలో అందిస్తున్న సేవలను పలువురు దాతలు, నాయకులు అభినందిస్తున్నారు. తాజాగా సోంపేట వాస్తవ్యులు పండి జగదీష్ (ఎన్ ఆర్ ఐ),పండి అర్చన దంపతుల ఆర్థిక సహాయంతో మాతృమూర్తి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు గాను తన సహాయ సహకారాలు అందజేశారు.బొరివంక గ్రామానికి చెందిన కొంతరు బిసాయి, లోండపుట్టుగ నీల బిసాయికి అన్నపూర్ణ అమృతహస్తం పేరిట నిత్యావసర వస్తువుల అందజేశారు.అలాగే సీతయ్య ఫౌండేషన్లో ఉన్న 30మంది వృద్ధులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.పండి జగదీష్ అర్చన దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చలపతి, మోహనరావు, ప్రదీప్, రవి, కవిశ్వరరావు, కూర్మరావు, నాగేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కవిటి/కంచిలి : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు. మండలంలోని బూరగాం గ్రామంలో శనివారం అల్లూరి 126వ జయంతి కార్యక్రమాన్ని కామ్రేడ్ బొట్ట శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించడమే కాకుండా, గిరిజనుల్లో ధైర్య సాహసాలను నింపి వారిని స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారన్నారు. ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించిన బద్రి అనురాధ, జీనగ అంజలి, కప్ప త్రిషలకు గ్రామానికి చెందిన కొర్రాయి దు ర్గారావు జ్ఞాపకార్థం పెద్దబాలశిక్ష పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, ఎం వెంకట్రావ్, ఎం సర్వేశ్వరరావు, కే గోపీనాథ్, ఎం తిరుపతిరావు, కే రాజు కే మీనారావు బి జగన్ పాల్గొన్నారు.

బైపల్లి గ్రామాభివృద్ధి నూతన కమిటీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం బైపల్లి పంచాయతీలో గ్రామాభివృద్ధి కమిటీ నూతనంగా కమిటీని సర్పంచ్ డొంక విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు కోడ వల్లభరావు, ఉపాధ్యక్షులు డొంక శంకర్, కోశాధికారి పరుసుపల్లి భూపతి, కార్యదర్శి మడ్డు దొరస్వామి, జేజేరావులు ఎన్నికయ్యారు.

ఈమె ఆచూకీ చెప్పండి

విశాలాంధ్ర - సోంపేట: మనోబంధు ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు బీన ఢిల్లీరావు ఓ వృద్ధురాలి యొక్క సమాచారం తెలిసిన వారెవరైనా అందించాలని విజ్ఞప్తి చేశారు. బచ్చల లక్ష్మి అనే వృద్ధురాలు భర్త బంగారయ్య విజయనగరం జిల్లా అయ్యన్నపేట జంక్షన్ వాసిగా పేర్కొన్నారు. ఈమె నాలుగు నెలల క్రితం మనోబంధు సంస్థ స్పెషల్ డ్రైవ్‌లో మానసిక పరిస్థితి బాగోలేక పిచ్చిదానిలా రోడ్లపై తిరుగుతుండగా మనోబంధు ఆమెను విశాఖపట్నం మెంటల్ ఆసుపత్రిలో చేర్పించిందని తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంతో కోలుకుని సోంపేట సమీపంలో సీతయ్య ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతుందన్నారు. ఆమె గూర్చి తెలి సిన కుటుంబ సభ్యులు, తెలిసినవారుగాని 9440348179 నెంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

వ్యవసాయాభివృద్ధికి తిరుగులేని కృషి : జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-సోంపేట: రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తిరుగులేని కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైకాపా ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ పేర్కొన్నారు. సోంపేట పట్టణం శివారున వ్యవసాయ, మత్స్యశాఖ, పశువుల సంక్షేమానికి సంబంధించి అగ్రిల్యాబ్, ఆక్వా ల్యాబ్, కేటిల్ ల్యాబ్, పశువైద్య ల్యాబ్‌లను శనివారం ప్రారంభించారు. ఘనంగా జరిగిన ఈకార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ ప్రతి విషయంలోను రైతన్నకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని సేవలందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాసు, పైల దేవదాసురెడ్డి, సోంపేట, కంచిలి జెడ్పీటీసీలు తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, తడక జోగారావు, ఇప్పిలి కృష్ణా రావు, సర్పంచ్ నగిరి ప్రభావతి, పిన్నింటి తిలక్, అనేకమంది వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బెజ్జి పుట్టుగ పంచాయతీ పికే పాలెం గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన నాయకులు లోళ్ళ రాజేష్, యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.జెమ్స్ హాస్పిటల్ రాగోలు వైద్యులచే క్యాన్సర్, కిడ్నీ, గుండె సమస్యలు, కీళ్ల సమస్యలు అన్ని రకాల సాధారణ వ్యాధులకు సుమారు 280 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చిన్నారావు, పిఆర్వో లోకేష్, జనసేన నాయకులు, యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా జిల్లా వూషు క్రీడా పోటీలు

- క్రీడలతోనే బంగారు భవిష్యత్
- సమాజంలో క్రీడలకు సముచిత స్థానం
- రాష్ట్రస్థాయి వూషు పోటీలో చిక్కోలు ఖ్యాతిని ఇనుమడింపజేయండి
- జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం హారిక ప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నగరంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రాంగణంలో శనివారం జిల్లా వూషు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాగిరి కృష్ణంనాయుడు, రెడ్డి శివకుమార్ల ఆధ్వర్యంలో 10వ సబ్ జూనియర్, 9వ జూనియర్ వూషు జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వూషు క్రీడా పోటీలకు సభాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది, ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ మాజీ గవర్నర్ గేదెల ఇందిరా ప్రసాద్ వ్యవహరించారు. గురువు యొక్క ప్రతిభ, శిష్యుని వలనే తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు హారిక ప్రసాద్ మాట్లాడుతూ అందరూ డాక్టర్లు, పోలీసులు, ఇంజనీర్లు అవ్వాలని ఏమీ లేదని, మంచి క్రీడాకారులుగా ఉంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చునన్నారు. తమ కుమార్తె హారికకు క్రీడల్లో మంచి ప్రావీణ్యం ఉండడం వలన ఎంబీబీఎస్ సీటు సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. క్రీడలు నేర్చుకోవడం వలన శారీరక, మానసిక ఒత్తిడిని అధికమించే శక్తి క్రీడాకారులకి మాత్రమే ఉంటుందని అన్నారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పి సుందరరావు మాస్టారు మాట్లాడుతూ అనుభవమున్న శిక్షకుల ద్వారానే క్రీడాకారులు మరింతగా రాణిస్తారని అన్నారు. సమాజంలో వూషు క్రీడకు మంచి గుర్తింపు ఉందని, ఉషూ క్రీడాతర్ఫీదు అనేది నిరంతర ప్రక్రియని తెలిపారు. జిల్లాలోని ఎందరో ప్రముఖులు నేను సైతం అంటూ క్రీడలను ప్రోత్సహించడం ఒక శుభపరిణామమని వెల్లడించారు. ప్రముఖ రిమ్స్ వైద్యులు శిరీష మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంత పనిఒత్తిడిలో ఉన్నప్పటికీ తమ పిల్లలను నిత్యం క్రీడా ప్రాంగణానికి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉషు క్రీడకు సంబంధించిన శ్రీకాకుళం జిల్లా జట్టు, ఉత్తమ ప్రతిభ కలదని , ఇదే క్రమశిక్షణా స్ఫూర్తితో ఉన్నత విజయవకాశాలు అందిపుచ్చుకొని, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన తోటి క్రీడాకారులను గమనిస్తూ నిర్దేశిత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. రజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జగన్నాథం మాట్లాడుతూ వయస్సు ఎక్కువ ఉన్నప్పటికీ, తక్కువ వయసున్న వారుగా కనిపించేది ఒక్క క్రీడాకారులకు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాలో మార్షల్ ఆర్ట్స్ కళకు జిల్లా వ్యాప్తంగా ఒక రూపురేఖలను తీసుకువచింది , అనుభవజ్ఞులైన క్రీడా శిక్షకులు కొమర భాస్కర్ తోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలిపారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ మంచి విజయాన్ని సాధించాలని క్రీడాకారులను కోరారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ క్రీడారంగం క్రమశిక్షణ గలదని, విద్యార్థులు చిన్ననాటి నుండి క్రీడలను అవలంబించుకోవడం అనేది హర్షనీయమని అన్నారు. సిపిఐ పార్టీ పూర్వపు జిల్లా కార్యదర్శి సనపల నరసింహులు మాట్లాడుతూ క్రీడలు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని, క్రీడాకారులు నిరంతర శిక్షణతోనే ఉత్తమ ఫలితాలను రాబెట్టవచ్చునని తెలిపారు. జిల్లా బ్యాటరీ వర్తకం సంఘం ప్రసిడెంట్, వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్పర్సన్ రవికుమార్ మాట్లాడుతూ శరీరక ధారుఢ్యంతోనే మానసిక దృఢత్వం సాధ్యమవుతుందని, చిన్నారులు నైతికంగా ఎదిగేందుకు ఇవి దోహదపడతాయన్నారు. ప్రతీఒక్కరూ క్రీడలతోపాటు పుస్తక పఠనం కూడా అలవర్చుకోవాలని సూచించారు. వూషు అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి రెడ్డి శివకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వూషు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం మోహన్ ముత్యాలరావు ఆదేశాలమేరకు జిల్లాలో వూషు క్రీడలు ప్రారంభం అయ్యాయని, వూషు అంటే ఒక యుద్ధకళని, గెలుపోటములను, క్రీడాకారులు సమానంగా తీసుకోవాలన్నారు. ఓటమి, గెలుపునకు నాంది అని, బాధను భరిస్తే బలవంతుల మవుతామని, దీనిని గట్టిగా నమ్మితేనే విజయబాటకు చేరువ అవుతారని తెలిపారు. జిల్లా స్థాయిలో బంగారు పథకాలు సాధించిన వారు, ఈ నెల 15, 16తారీఖుల్లో శ్రీకాకుళం జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వూషు పోటీల్లో పాల్గొంటారని అన్నారు. టైక్వాండో అసోసియేషన్ అఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ ఇంతమంది క్రీడాకారులను జిల్లాలో తయారుచేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఇది తమ గురువైన స్వర్గీయ సాయిబాబా మాస్టారుతోనే సాధ్యమైందని తెలిపారు. అనంతరం వూషు క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.ఉమామహేశ్వర రావు, కె.సంజీవరావు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ మెడల్స్‌ను బహూకరించారు. ఈకార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఈశ్వరరావు, వూషు అసోసియేషన్ శిక్షకులు సకుముల శివాజీ, ఉరిటి తారకరామ, రెడ్డి సాయికుమార్, కొమర మోహన్ కృష్ణ, అలిగి రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విత్తు నుండి విక్రయమే వైసీపీ లక్ష్యం

- మదన గోపాలసాగరం ఆధునికరిస్తాం
- రూ. 10 వేల కోట్ల వ్యయంతో సోలార్ పంపు సెట్లు

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని, అందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనం నుంచి విక్రయం వరకు లక్ష్యంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నాబార్డ్, ఆర్. కె.వి.వై నిధులు రూ.27లక్షలతో ఆక్వా టెస్టింగ్ ల్యాబ్, రూ.63లక్షలతో టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఉచిత కరెంటు అందించాలని ఉద్దేశంతో రూ.10 వేలు కోట్లు విచ్చించి సాగర్ సిస్టం ద్వారా పంట భూములకు సాగునీరు అందించే ప్రక్రియ చేపట్టనున్నారుని చెప్పారు. త్వరలోనే ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తిచేసి పలాస వజ్రపుకొత్తూరు మండలాలకు సాగునీరు అందిస్తా మన్నారు. మదన గోపాలసాగరం ఆధునికరణ చేపట్టడం జరుగుతుందన్నారు. హిరమండలం రిజర్వాయర్‌లో 90 టీఎంసీ నింపి ప్రతి సెంటు భూమికు సాగును అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. రైతుల కోసం రూ. 3 వేల కోట్లు స్థిరీకరణ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు తన నియోజవకర్గంలో 17 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి వంశధార నీరంతా తరలించుకుపోయారని, అప్పటిలో ఉన్న ఎమ్మెల్యే శివాజి, నిద్రపోయారా అని ప్రశ్నించారు. రైతు ద్రోహులుగా కింజరాపు, గౌతు కుటుంబం నిలిచిపోతుందని ఎద్దేవా చేసారు. జీడి పంట పై రైతులకు, వ్యాపారులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ రైతు ఆత్మహత్యలు చేసుకొనే ఘటనలు లేవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలకు తెలంగాణ రాష్ట్రంతోపాటు కేంద్రం అదే పథకాలను కొనసాగిస్తున్నాయని ఇది జగన్ మోహన్ రెడ్డి గొప్పతనం అన్నారు. అనంతరం ట్రాక్టర్లు తో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫిషరీ స్ జెడి శ్రీనివాస్, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, వ్యవసాయ శాఖ ఎడి ఎల్. మధు. ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయి. పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి, పలాస, మందస, వజ్రపుకొత్తూరు ఎంపిపిలు. జెడ్పిటిసిలు, పాలిన శ్రీనివాసరావు, వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరరావు, వైఎస్ చైర్మన్ బోర క్రిష్ణారావు, మల్లారవి. కౌన్సిలరు. మోపా నాయకులు, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

27 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్న తరుణంలో ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు మరోసారి 27 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరావు శనివారం సర్కిల్ కార్యాలయం వద్ద వెల్లడించిన వివరాల మేరకు ఒడిశాకు చెందిన వ్యక్తి నుండి పురుషోత్తపురంకు చెందిన నలుగురు వ్యక్తులతో పాటు ఒడిశా కెవిటి సుమాండి గ్రామానికి చెందిన మరో వ్యక్తఇ గంజాయి కొనుగోలు చేసి, దాన్ని చిన్న చిన్న పొట్లాలుగా మార్చి విక్రయించేందుకు సిద్ధ పడ్డారు. స్థానిక పోలీసులకు అందిన సమాచారంతో ఇన్‌స్పెక్టర్ ఈశ్వర చంద్ర ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.గోవింద్‌లు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టి నిందితులను అదుపులోకి తీఉకుని గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు. బహిరంగ మార్కెట్లో గంజాయి విలువ సుమారు 80వేలు వరకూ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. నిషేదిత మత్తుపదార్థాల రవాణా విక్రయం నేరమని, కట్టడి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని డిఎస్పీ అన్నారు. సరిహద్దు ఉమ్మడి తనిఖీ ప్రాంగణం నిర్వహించబడే గ్రామంలో గంజాయి విక్రయాలను కొందరు కుటీర పరిశ్రమగా మారినట్లు చర్చ జోరుగా సాగుతుంది.

ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : వీసీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నెమ వెంకట్రావు అన్నారు. వర్సిటీలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ ఎఫ్ ఫి) శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన శనివారం మాట్లాడారు. ఉపాధ్యాయుడు నిరంతరం సాధన, పరిశోధనతో ముందుకు సాగాలన్నారు. ప్రపంచ పరిజ్ఞానం సామాజిక మాధ్యమాలు, గూగుల్ తదితర వాటి ద్వారా అందుబాటులోకి వచ్చాయని వినూత్నంగా ఉపాధ్యాయులు ఆలోచించి విద్యార్థులకు మరింత విలువైన సమాచారాన్ని అందజేయాలి అన్నారు. విద్యార్థి కేంద్రంగా బోధనకు నూతన పోకడలను సమకాలీన సమగ్ర సాంకేతిక సమాచారాన్ని ఉపాధ్యాయుడు కలిగి ఉండాలన్నారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా డిజిటల్ ఆన్లైన్ బోధనకు అనుసంధానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ రాజేంద్రప్రసాద్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజశేఖర్, ఎంఈఓ కారు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా వర్సిటీలో ఉపాధ్యాయులకు ఇస్తున్న ఈ శిక్షణలో డిజిటల్ స్మార్ట్ టీవీ బోధన, బైజూస్ కంటెంట్, స్క్రీన్ రికార్డ్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఉపాధ్యాయులకు బ్యాచిల వారీగా శిక్షణ ఇస్తుండగా కొత్తూరు, సంతబొమ్మాలి, కోటబొమ్మాలి తదితర మండలాలకు నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు జరిగింది.

మత్స్యకారుల అభ్యున్నతికి చర్యలు

అసెంబ్లీ స్పీకర్ సీతారాం, మంత్రులు ధర్మాన, అప్పలరాజు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మత్స్యకారుల సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన ఫిష్ ఆంధ్ర షాపులతో లబ్ధి పొందాలని అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. జిల్లాలో మత్స్యకారులు చేపల వేటకు, విక్రయానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కుసాల పురం పరిధిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు భాగంలో నిర్మించిన ఫిష్ ఆంధ్ర షాపుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పీకర్, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, డాక్టర్ సీదిరిఅప్పలరాజు పాల్గొన్నారు. మత్స్యకారులకు వైఎస్ఆర్ భరోసా కింద పదివేల రూపాయల వంతన అందజేస్తున్నామన్నారు. అలాగే బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇటీవల వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారన్నారు. రాష్ట్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిర్ అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సౌలభ్యం కోసం ఫిష్ ఆంధ్ర షాపులను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా 47 లక్షలతో 19 షాపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లఠ్కర్, జెసి ఎం నవీన్ స్థానిక శాసనసభ్యుడు గొర్లె కిరణ్ కుమార్, ఎంపీపీ మొదలవలస చిరంజీవి జడ్పిటిసి బల్లాడ హేమమాలిని, ఫిషరీస్ డిడి పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రణస్థలం మండలం గురయ్య పేటకు చెందిన ఉప్పాడ రాములు సముద్రంలో చేపల వేటకు వెళ్లి మృతి చెందగా అతని భార్య అబ్బాయి అమ్మకు 10 లక్షల రూపాయలు చెక్కును మత్స్యకార బీమా కింద అందజేశారు.

ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం కేంద్రంలో నియోజకవర్గ కేంద్రంలో గల స్థానిక జూబ్లీ రోడ్డు వద్ద ప్రజలు అనునిత్యం రద్దీగా తిరిగే ప్రదేశంలో రోడ్డు ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ను విద్యుత్ శాఖ అధికారులు నిర్మించారు. ఈ ట్రాన్స్ఫర్మర్ కు చుట్టుప్రక్కల కంచె కూడా వేయకుండా వదిలేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ మార్గం పాతపట్నం చాలా వీధులకు వెళ్లే మార్గం ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డు విద్యార్థులు, రైతులు, ఆవులు నిత్యం బాటసారులు అనునిత్యం ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. అయితే ఇటీవలే స్థానిక అచ్యుతా పురం వద్ద ఒక ఆవు విద్యుత్ ట్రాన్స్ఫరం ను తగిలి చనిపోయింది. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు శాఖ అధికారులు ట్రాన్స్ఫర్మ్ మార్చడం లేదా చుట్టూ కంచె గాని వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-జలుమూరు : మరపురాని మహనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా వైసీపీ యువనేత, జడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. జలుమూరు మండలం జొనంకి పంచాయతీలో వైయస్సార్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం : వంశధార నది సాగు నీటిని శనివారం ఉదయం పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వంశధార సీనియర్ ఇంజనీర్ డోల తిరుమలరావు లు గొట్టా బ్యారేజ్ వద్దశనివారం ఉదయం విడుదల చేశారు. అపర భగీరథుడు, జలయజ్ఞ ప్రదాత, రైతు బాంధవుడు, నిరుపేదల పెన్నిధి, మహానేత దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజక వర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి మండలం లోని గొట్టాబిబ్యారేజ్ నందు జిల్లా వ్యాప్తంగా 2.30 లక్షల ఎకరాల వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేయుటకుశనివారం సాగునీరు విడుదల చేశారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 400 క్యూసెక్కు ల నీటిని, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 500 క్యూసెక్కు ల నీటిని విడుదల చేశారు. అనంతరం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి హిర మండలం పాత బస్టాండ్ వద్ద గల స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జయంతి సందర్భంగా విగ్రహం నకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వంశధార అధికారులు డిఈ అనిల్‌కుమార్, జెఈఈలు శ్రావణి, పరిశుద్ధబాబు, సత్య న్నారాయణ, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, వ్యవసాయమండలఅధ్యక్షులు గోళ్ళ నాగేశ్వరావు, సర్పంచ్ డి సుందరమ్మ మీసాల శంకర్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగ పల్ల చిన్నరావు, సర్పంచ్‌లు వార్డు మెంబెర్‌లు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ రంగాలలో ప్రావీణ్యత పెంపొందించుకోవాలి : జేసీ నవీన్

విశాలాంధ్ర-మెళియాపుట్టి: శాస్త్ర, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డిజిటల్ రంగాలలో ప్రావీణ్యత పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దశగా విద్యార్థులు ఇప్పటినుండే కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ అన్నారు. మండలంలోని నేలబొంతు గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలల్లో డిజిటల్ తరగతులును శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ రంగాల్లో నైపుణ్యం సాధించినట్లైతే భవిష్యత్తులో మంచి ఉద్యోగవకాశలు మెండుగా ఉంటాయంటూనే, వాటి పై ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. తరగతి గదులలో వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఆశ్రమపాఠశాల భోజన వివరాలును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారంగా బోజనాలు పెట్టాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డివిజన్ సబ్ కలెక్టర్ రాహులమార్ రెడ్డి, తహశీల్దారు సరోజిని, ఎంఈఓలు ఎస్ దేవేందర్, పద్మనాభం, స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి, సభ్యులు శాంతి, విఆర్ఓ శామ్యూల్, కార్యదర్శి వనజాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

- రాష్ట్రంలో రూ. 1,117.21 కోట్ల వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం ప్రీమియం10.20 లక్షల మంది ఖాతాలో జమ
- రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది, వ్యవసాయం బాగుంటే సమాజం అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. రైతులకు బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో, రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన 10.20 లక్షల మంది రైతన్నలకు చెప్పిన మాట ప్రకారం ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ. 1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా ముఖ్యమంత్రి జమ చేశారు. వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.63.96 కోట్ల వ్యయంతో నిర్మించిన డా. వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ లను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీతారాం మాట్లాడుతూ మహనీయులకు జయంతులే తప్ప వర్థంతులు ఉండవన్నారు. వ్యవసాయంలో దళితులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. వ్యవసాయం దండగ నుండి వ్యవసాయం పండగ అనేలా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చారని, దానిని మరింత బలోపేతం చేసే దిశలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన వెంటనే ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు ఎటువంటి సమస్య ఉన్నా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ లో రైతులు పంటల వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మత్స్య శాఖ మంత్రి డా" సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి 2022 ఖరీఫ్ పంటలకు సంబంధించిన భీమా డా.రాజశేఖర్ రెడ్డి జయంతి రోజున ఇవ్వడం తో ఒక పండగ వాతావరణం నెలకొందని తెలిపారు. డా.రాజశేఖర్ రెడ్డి గారి జయంతి రైతు దినోత్సవంగా ప్రభుత్వ కార్యక్రమంలా జరుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన అందరికీ డా. వై.ఎస్.ఆర్. రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో ముఖ్యమంత్రి మంత్రివర్యులు ప్రారంభించనున్నారని, జిల్లా స్థాయి కార్యక్రమం అంబేద్కర్ కళావేదికలో జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాన కృష్ణదాస్, వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్, ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, వ్యవసాయ బోర్డు సలహా మండలి అధ్యక్షులు నేతాజి, కళింగ కోమటి కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, మహిళా స్టేట్ ఫైనాన్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ హేమమాలిని రెడ్డి, పొందర కూరాకుల కార్పొరేషన్ ఛైర్పర్సన్ రాజాపు హైమావతి. శ్రీకాకుళం జెడ్.పి.టి.సి, రప్పు దివ్య, ఉద్యానవన శాఖ డిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది వాలంటీర్లు బాధ్యతతో మెలగాలి : పేరాడ తిలక్

విశాలాంధ్ర-నందిగాం : సచివాలయ సిబ్బంది వాలంటీర్లు బాధ్యతతో మెలిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద లబ్ధిదారులందరికీ చూడాలని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన నౌగాం రాజన్న పాటపాడు సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో జగనన్న సురక్ష పై జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లనే పూర్తిగా నమ్ముకున్నారని సంక్షేమ పథకాలన్నీ ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం ఇంకా ఎక్కడైనా అర్హులు ఉంటే వారికి పూర్తిస్థాయిలో పథకాలు అందేలా చూడాలని కోరారు. ఎక్కడైనా సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు గుర్తించడం సర్టిఫికెట్లు పంపిణీ విషయంలో లబ్ధిదారులు చైతన్యవర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, అధ్యక్షులు కుర్మాన బాలకృష్ణరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్ కూర్మారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

స్ఫూర్తి ప్రదాత రాజశేఖర్ రెడ్డి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టిన స్ఫూర్తి ప్రదాత, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతోత్సవం సందర్భంగా శనివారం నాడు మండల కేంద్రంలో గల స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవం సందర్భంగా జులై 8వ తేదీని రైతు దినోత్సవంగా ఏర్పాటు చేశారని తెలియజేస్తునే జలయజ్ఞం ద్వారా శ్రీకాకుళం జిల్లాలో వంశధార కుడి, ఎడమ కాలువల ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత ఒక రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. రాజశేఖర్ రెడ్డి రెండు పర్యాయాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రంలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూరే విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల హృదయాలలో స్థిర స్థాయిగా స్థానం సంపాదించుకున్నారన్నారు. రైతుల సంక్షేమం, మహిళల ఆర్థికంగా పురోభివృద్ధి చెందడం, కార్పొరేట్ స్థాయిలో విద్యా, వైద్యం, ఆరోగ్య శ్రీ తదితర పథకాలు ప్రవేశ పెట్టడం, తదితర అనేక ప్రజా ఆమోదయోగ్య పథకాలు ప్రవేశపెట్టారని తర్వాత ఆయన కుమారుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన తరహాలోనే ఆయన కంటే రెండింతలు ఎక్కువగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారన్నారు. భవిష్యత్తు కాలంలో మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే రెడ్డితో పాటు ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, తహసీల్దార్ సరోజినీ, ఎంపీడీవో చంద్రకుమారి, వ్యవసాయధికారి దానకర్ణుడు, ఏపీఎం లలిత, జైమినిరావు, బైపోతు తేజేశ్వరరావు, ఈశ్వరరావు, భాస్కర్ దాస్, శంకర్, పి. శ్రీను, నక్క బాబురావు, దువ్వాడ బాలరాజు, రంగారావు, ప్రసాద్, దుర్యోధన, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి గుండెచప్పుడు వైఎస్సార్ : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

కోటబొమ్మాళిలో : రైతులకు ఏం కావాలో, మహిళలకు ఏం చేయాలో విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలో, రోగులకు ఎలా ఆదుకోవాలో ఆయనకే తెలుసు.. సమాజంలో ఉన్న ప్రతి వర్గం అవసరాలు, వాటిని ఎలా తీర్చాలో తయనకు మత్రమే చెల్లింది. అందుకే అయన మనసున్న మహానేతగా అయ్యారని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కోటబొమ్మాళి పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళిలు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అహర్నిశలూ శ్రమించి రైతు బాంధవుడిగా, ఆపదలో ఉన్న ప్రజానీకానికి ఆపద్బాంధవుడిగా వెలుగొందిన రాజన్న నీకివే మా కన్నీటి నీరాజనం, నీ మార్గంలో అడుగులు వేసుకుంటూ ముందుకెళతాం. ప్రజల కష్టాలను, కన్నీళను తుడిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అన్నెపు రామారావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, గడ్డవలస నాగభూషణరావు, కాళ్ళ సంజీవరావు, మెట్ట సింహాచలం, హనుమంతు గోవిందరావు, సింగుపురం వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పండ్లు పంపిణీ చేసిన జడ్పిటిసి

సంతబొమ్మాళిలో : సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి పాలవసంత రెడ్డి శనివారం పేదలకు, రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదినోత్సవం సందర్భంగా, హనుమంతు నాయుడుపేట గ్రామంలో ఉన్న వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు పట్ల, విద్య పట్ల ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. అదే బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తున్నారని, సచివాలయాల ఏర్పాటుతో లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి పనులు కల్పించే చర్యలు చేపట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో మండలంలో కల వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉమ్మిలాడలో : రాష్ట్ర ముఖ్యమంత్రి, మహా మనిషి రైతు పక్షపాతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని పిఏసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకులు (గోవిందరావు), ఎంపీపీ ప్రతినిధి మెరుగు రాజేశ్వరి అప్పారావు అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఉమ్మిలాడ గ్రామ సచివాలయంలో రాజశేఖర్ రెడ్డి జన్మదిన ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, ఆరోగ్యశ్రీ, విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, రైతు పథకాలు పేదలకు అందుబాటులో ఉన్న ఎన్నో పథకాలు తీసుకువచ్చి పేదలను ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో : కార్పొరేట్ స్థాయిలో సామాన్యులకు సైతం విద్య, వైద్యం, సంక్షేమం తదితర వాటిని అందుబాటులోకి తెచ్చి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ రాజశేఖర్ రెడ్డికే సాధ్యమని రాష్ట్ర తూర్పు కాపు సంఘం చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతోత్సవం సందర్భంగా మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో శనివారం నాడు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధికి చేకూరే విధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టి పేద ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచారన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విద్య, వైద్యం ఫీజురియంబర్స్మెంట్, 108 వంటి బృహత్తర పథకాల రూపు శిల్పి, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవం సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. 500 పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అంతకుముందు రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అంతకుముందు వ్యాసరచన కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జిల్లా తూర్పుకాపు సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల గణేష్, తూర్పు కాపు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, ఎల్.ఎన్.పేట జడ్పిటిసి సభ్యులు త్రినాధ రావు, మండల ఉపాధ్యక్షులు పాడి అప్పారావు, సవర ఆదినాయుడు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అనపాన రాజశేఖర్ రెడ్డి, రవీంద్రజన్న, జనపరెడ్డి కన్నబాబు, సర్పంచులు బోసి రామారావు, గణేష్ ప్రధానో, చంద్రరావు, సంతోష్ కుమార్, ఎస్. రంగారావు, గౌరీష్, ఎంపీటీసీలు ఎస్. మిన్ని, ఎస్ రవికుమార్, పెద్ద పద్మాపురం ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లన ఋషి, నక్క వెంకట్రావు, ఎన్. దుర్యోధన, రందీ శ్రీరాములు, పి. నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నందిగాంలో : మండలం మర్లపాడులో ఘనంగా వైయస్సార్ జయంతి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చలన ముద్ర వేసుకున్నారని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం వైయస్సార్ జయంతి సందర్భంగా మర్లపాడులో సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు ప్రజా ప్రతినిధులు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాశీబుగ్గలో : మాజీ పట్టణ వైసీపీ అధ్యక్షులు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం వైఎస్ఆర్ 74వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ బస్టాండ్ వద్దగల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జుత్తు నీలకంఠం, హేంబాబుచౌదరి, తలగాన నర్సింహులు, డొక్కర రాజారావు, తిమ్మల విజయ్, అప్పారావు, ఎస్.రామారావు, దువ్వాడ జయరామచౌదరి, మార్పు మన్మధరావు, డి.లక్ష్మీనారాయణ, పి.కాళి, సాలిన ఉమాపతి, అఖిల యాదవ్, బి.వెంకటరావు, జి.దుర్యోధనలు పాల్గొన్నారు. అలాగే మండలం అల్లుకోల గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి దువ్వాడ రవి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, మధు, పోలారావు, శ్రీను, వైసీపీ అధ్యక్షులు ఎ.శ్రీను, సచివాలయ కన్వీనరు ఇ.శ్రీనులతో పాటు రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మందసలో : దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం మండలంలో రట్టి, బేతాళపురం గ్రామాల్లో ఎంపిపి డొక్కరి దానయ్య ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బాలిగాం పిఎసిఎస్ అధ్యక్షులు సౌర్ర ఢిల్లీరావు, లోహరిబంద సర్పంచ్ రాపాక శేషగిరి, బల్ల లీలాకుమారి, పి.కూర్మారావు, ఉద్యానవన బోర్డు సభ్యులు బత్తిని లక్ష్మణ్, పీతాంబరం, భగీరథ, తవిటయ్య, కె.మోహనరావు, వైకుంతరావులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : మండలం అక్కుపల్లి గ్రామంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతి, వజ్రపుకొత్తూరు రైతు భరోసా కేంద్రంలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ పూలమాలలు వేశారు. అనంతరం రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి తమ్మినాన శాంతారావు, కోడ సోమేశ్వరరావు, యంపల్లి యోగి, కొల్లి భాస్కరరావు, దున్న శ్రీనివాస్, డి.విద్యాసాగర్, తిర్రి లక్ష్మీనారాయణ, మామిడి గణపతి, కోనేరి కామేశ్వరరావు, వల్లభరావు, తామాడ దుర్యోదనలు, వైస్ సర్పంచ్ బి.జోగారావు, వి.నూకరాజు, చెల్లూరు రమేష్, శ్రీనివాసరావు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : రైతు బాంధవుడు స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతు దినోత్సవం సందర్భంగా వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విగ్రహం వద్ద రైతులతో కలిసి కేక్ కట్ చేసి రైతుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుక నిర్వహించారు. అనంతరం జగనన్న ప్రజాసేవా కార్యాల యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. రక్తదానం చేసేందుకు యువత ఉత్సాహంగా ముందుకు వచ్చారు. సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి జయంతిని రైతుదినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయక మన్నారు. గత ఏడాది ఇదేరోజున వైయస్సార్ శ్రేణులు రక్తదానం చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువతకు అభినందనలు తెలిపి ఈ స్ఫూర్తిని ప్రతి ఏటా కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రవికుమార్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మామిడి శ్రీకాంత్ దుప్పట్లు పంపిణీ

హిరమండలంలో : దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను తూర్పు కాపు చైర్మన్,వైఎస్ఆర్ సీపీ నాయకుడు మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హిరమండలం లోని సుభాలయ ఆర్ అండ్ ఆర్ కమ్యూనిటీ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో వృద్ధులతో కేక్ కట్ చేసి సభను ప్రారంభించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పెద్ద కోరాడ లోని వృద్ధా శ్రమంలో ఆశ్రమవాసులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రి ఆశయాలతో ముందుకు వెళ్తున్నాడని, ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని వచ్చే ఎన్నికల్లో మరలా జగన్మోహన్ రెడ్డి నే గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్ అభిమానులువైస్సార్సీపీ నాయకులు గోగుల వర ప్రసాద్ రావు, వంగ పల్ల ఎర్రం నాయుడు, పతివాదరమణ, బి పాపారావు, సాయి రామ్, వైస్సార్సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సోంపేటలో : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ప్రత్యేకంగా శనివారం సోంపేట సమీపంలో సీతయ్య ఫౌండేషన్‌లో గల వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. అక్కడ వృద్ధులతో కొద్దిసేపు మాట మంచి చర్చించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి, ప్రజలకు చేసిన సేవలను ఒకరికొకరు నెమరు వేసుకున్నారు. ఆయన జయంతి జ్ఞాపకార్థం 20 మంది వృద్ధులు, అనాథలకు చైర్‌పర్సన్ పిరియా విజయ భోజనాలు అందించి తృప్తిగా భుజించమని కోరారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో వైఎస్ విగ్రహానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ హాజరయ్యారు. ఆమెతో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ నగిరి ప్రభావతమ్మ కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వైఎస్ త్యాగాలను కొనియాడారు. స్ఫూర్తిదాయకమైన ముఖ్యమంత్రి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ తడక జోగారావు, స్థానిక ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ అమరహే.. లోతుగెడ్డ.. తూలుగు..

హిరమండలం : దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం హిరమండలం పాత బస్టాండ్ తహసీల్దార్ కార్యాలయంనకు వెళ్లే మార్గంలోని వై ఎస్ ఆర్ విగ్రహం వద్ద వై ఎస్ ఆర్ అమర్ రహే అంటూ పాత పట్నం నియోజకవర్గ నాయకులు లోతు గెద్ద తులసి వర ప్రసాద్ రావు, ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు మాస్టర్ లు వైస్సార్సీపీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి ఇద్దరు పూల మాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు లోతు గెద్ద, తులసి వర ప్రసాద్, విద్యా వేత్త, ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు లు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి బాటలోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల మన్నలు పొందుతున్నారని, మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డే నని ఇంత అభివృద్ధి సంక్షేమం జగనన్న తోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ తల్ల శంకర్ రావు, వై తవిటయ్య, జి ఏం ఆర్, కొత్తూరు ఎంపీటీసీ గోవిందా రావు, గొల్లంకి మోహన్ రావు, సర్పంచ్ లు ఎంపీటీసీ, వైస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాతపట్నం : అపర భగీరథుడు, సంక్షేమ సారథి, జలయజ్ఞం ప్రధాత, మరపురాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా పాతపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మామిడి శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వైకాపా శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, వృద్ధులకు 500దుప్పట్లు పంపిణీ చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నెమరువేసుకున్నారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే ప్రజలందరూ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మద్ది నారాయణ, తిరుపతి, సుధా, స్థానిక ప్రజలు, వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

కవిటిలో: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం మండలంలోని కొత్తపుట్టుగ గ్రామం లోని ఎమ్మెల్సీ నర్తు రామారావు క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ రామారావు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్తు,పావలా వడ్డీ రుణాలు వంటి సంక్షేమ పథకాలతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, మాజీ ఎంపీపీలు నర్తు చామంతి, పీఎం తిలక్ వైఎస్సార్సీపీ యువ నాయకులు నర్తు శివాజీ, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టి హరితాంధ్రప్రదేశ్ నిర్మాణానికి బాటలు వేసిన అభినవ కాటన్ దొరగా గుర్తింపు పొందిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆమదాలవలస పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ ఆధ్వర్యంలో వైయస్సార్ కూడలి వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వున్న రోగులకు పండ్లు మరియు రొట్టెలు పంపిణీ చేశారు. ఈయనతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రతినిధి సువ్వారి సత్యనారాయణ, పేడాడ వైకుంతరావు, సూర్యరావు, విజయ రమణ, శివ, జగన్నాథం గురుగుబెల్లి రాజ శేఖర్, నేతాజీ, బుజ్జి మన్మధ, బెండి పాప రావు,ఎండ అప్పలనాయుడు, మిసలా అప్పలనాయుడు సురవరపు రమణమూర్తి, ఇల్లకుల శ్రీనివాస్, ప్రశాంత్, జనార్ధనరావు, మల్లేష్, శ్రీనివాస్ వెంకటేష్, రామస్వామి, ఆదినారాయణ, రవి, గోపి,రాజు మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మన్మధ, వైస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొత్తూరులో : శ్రీకాకుళం రోడ్‌లో నున్న వైస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పూ మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర తూర్పు కాపు కమిషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కొత్తూరు లో వైస్సార్ జయంతి వెదుకుల్లో పాల్గొని కేక్ కట్‌చేసి, అనంతరం అన్న సమరాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోగుల వర ప్రసాద నాయుడు, పిన్నింటి రామరావునాయుడు అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేటలో : ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం ఎల్ఎన్‌పేట జంక్షన్‌లో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కూడలి నందు రాష్ట్రతూర్పుకాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, జడ్పిటీసీ సభ్యులు కిలారి త్రినాధులు అధ్వర్యంలో 200మందికి బట్టలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మామిడి శ్రీకాంత్ మట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా పాలించి, భావితరాల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసిన దార్శకుడు అని కొనియాడారు.తండ్రి బాటలోనే సీఎం జగన్ నడుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధిని రెండు ఆయుధాలుగా చేసుకొని కుల,మత,వర్గ రాజకీయాలకు అతీతంగా గ్రామ స్వరాజ్యాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో కాగితపల్లి అర్జునరావు,బైరి ఆనందరావు,బుక్క చంద్రరరావు, గంగు దుర్గారావు, విశ్వేశరరావు, బాలి మనోజ్,గెదేల శ్రీనివాసరావు, కొల్ల అన్నంనాయుడు, పైల తవిటినాయుడు, పతివాడ శ్రీనివాసరావు, శ్రీనివాసపాణిగ్రాహి, సింహిచలం, బొడ్డేపల్లి సత్యన్నారాయణ, అలాగే మెలియాపుట్టి,కొత్తూరు, పాతపట్నం తదితరులు పాల్గొన్నారు.